# పండగ పూట పాత మడుగేనా !

**- పండగ పూట పాత మొగుడేనా..అనే సామెత తప్పు**
**పండగ పూట పాత మడుగేనా .. అనేది కరెక్ట్ సామెత**

**వింజమూరి వెంకట అప్పారావు, హైద్రాబాద్**

పండగ పూట పాత మొగుడేనా.. అనే సామెత ఎప్పటి నుంచో మనం వింటున్నాం కదా.. ఈ మాటకున్న అర్థం మీరు ఎప్పుడైనా ఆలోచించారా?

**-అసలు ఇంతకూ ఈ సామెత కరెక్టేనా?**


ఈ సామెత మన హిందూ స్త్రీ యొక్క గుణాన్ని తప్పుగా చూపుతున్నది.ఉచ్చారణ మారి తప్పుడు అర్థం తెలిపే విధంగా ఈ సామెతను ఉపయోగిస్తున్నారు.మన హిందూ సంప్రదాయానికి విరుద్ధమైన అర్థం ఇచ్చే విధంగా అంటే,"పండగ పూట కూడా పాత మొగుడెనా, కొత్త మొగుడు కావాలి" అన్న అర్థం వచ్చేలా వుంది.ఆడవారిని కించపరిచేలా ఈ సామెత వుండడం బాధాకరం.

**- నిజంగా ఈ సామెత ఇలానే వుందా?**

ఈ అనుమానం రావడంతో... దీని ఆంతర్యం కోసం చిన్న పరిశోధన ప్రయత్నం చేశాను,ఈ సామెత అర్థం కోసం వెతికాను.ఆ ప్రయత్నంలో నాకు దొరికింది అసలైన సామెత. ఇది నిజమైన తెలుగు సాంప్రదాయ సామెత. అదే ఈ సామెత.

**- పండగ పూట పాత మడుగేనా**

మరొకసారి చదవండి, ఈ పురాతన సామెత ఇప్పుడు వెలుగు చూడడం చాలా సంతోషించదగిన విషయం.ఈ పాత సామెత అర్థం ఏమిటో మనం ఒక్క సారి చూద్దాం.మడుగు అంటే వస్త్రం అని అర్థం.'పండుగ రోజు కొత్త బట్టలు కట్టుకోవడం మన ఆనవాయితీ.. ఆ అర్థంలో పుట్టిన సామెత ఇది... పండగ పూట పాత బట్టలు కాదు.. కొత్త బట్టలు కట్టుకోవాలి' అని.అప్పటి ప్రజల స్థితిగతులు,ఆర్థిక పరిస్థితులు సరిగాలేని రోజులలో ఈ సామెత పుట్టుకు రావడం జరిగింది.ఇకపై ఈ సామెతకు తప్పుడు ప్రచారం మనం చేయకూడదు. ఈ సామెతను సరైన రీతిలోనే పలుకుదాం. పలికిద్దాం.మన హిందూ స్త్రీ గుణాన్ని కించపరిచే సామెతను మరిచిపోదాం. "పండగ పూట పాత మడుగేనా" అన్న పాత సామెతనే ఇక నుంచి అందరం పలుకుదాం.మన తెలుగును మనం పరిరక్షించుకుందాం.ఇంగ్లీష్ భాష ప్రభావంతో మనం మన మాతృ భాషను మరచిపోయాం. తెలుగు నుడికారాలు, భాషా సౌరభం కు దూరమయ్యాం.మనం తెలుగు భాష లోతులు మరచి,ఇంగ్లీష్ సరిగా రాక తెలుగు,ఇంగ్లీష్ కు పుట్టిన సంకర భాష "తెంగ్లీష్" మాట్లాడుతూ నాగరీకులుగా ఫోజులు కొడుతున్నాము.తెలుగే సరిగా మాట్లాడడం తెలియని "మేతావులు" ఏకంగా సంస్కృతంపై,సంస్కృత శ్లోకాలపై నోటికొచ్చినట్టు మాట్లాడి మురిసిపోతున్నారు.హిందూ వ్యతిరేక భావజాలం అనే బురదను ఒళ్ళంతా పూసుకుని ఏమీ తెలియని అమాయకుల ముందర ఊకదంపుడు ఉపాన్యాసాలిచ్చి అభ్యుదయ వాదులుగా ప్రకటించుకుని జబ్బలు చరచుకుంటున్నారు.తెలుగు భాష అయినా ఏ భాష అయినా క్షుణ్ణంగా నేర్చుకోవాలి. అన్ని భాషలు తల్లిలాంటివే.
భాష తెలియనివాడే సమాజాన్ని భ్రష్టు పట్టిస్తాడు.


వింజమూరి వెంకట అప్పారావు హైదరాబాద్

# క్రీస్తు కంటే ముందు పుట్టిన పిన్నీసు కథ

**మద్రి శంకరయ్య, హైద్రాబాద్**


ప్రతిభ కనపర్చిన ఆటగాడి మెడలో వేలాడే మెడల్స్ ఎంత పవర్ ఫుల్లో,ముప్పైఏళ్ళ క్రితం మొలతాడుకూ, స్త్రీల పసుపుతాడుకూ వేలాడే సూది పిన్నీసులు కూడా అంతే పవర్ ఫుల్.

**- పిన్నీసు పుట్టు పూర్వోత్తరాలు**

క్రీ. పూ. 14 వ శతాబ్దంలో పిన్నీసు పుట్టుక జరిగిందని చరిత్ర చెబుతున్నది.

మైసేనియన్ గ్రీకు నాగరికతలో పిన్నీసు పుట్టిందని అంటారు.

పిన్నీసులను గ్రీకులు ఫిబులే ఉరఫ్ ఫిబుల అని పిలిచేవారు. క్రీ. పూ. 13, 14 శతాబ్దాలకు చెందిన ఫిబులె దాదాపు ప్రస్తుతమున్న పిన్నీసు వలే ఉండేది. బ్లింకెన్ బర్గ్ యొక్క ఫిబులస్ గ్రెసెక్స్ ఎట్ ఓరియంటేల్స్ 1926 పుస్తకములో ఫిబులే పుట్టుక గురించి వివరంగా వ్రాయబడింది.జులై 1849లో వాల్టర్ హంట్ పిన్నీసుని తిరిగి ఆవిష్కరించాడు. పిన్నీసు బహుళ వాడుకలోనికి వచ్చిన తర్వాత,దీని హక్కులను 400 డాలర్లకు అమ్మారు.గుండుసూదిని




ఇంగ్లీషులో పిన్ అని అంటారు.పిన్నీసుని సేఫ్టీ పిన్ అని అంటారు. ఈ గుండుసూది, పిన్నీసు అన్న తెలుగు మాటలు ఎలా పుట్టేయో తెలియదు కాని, గుండుసూదిని విశాఖపట్నం జిల్లాలో 'అల్పీ' అంటారు. పిన్నుకి 'ఈసు' తోక తగిలించి పిన్నీసుని చేసిన విధంగా తెలుగులో ఇంకా ఏమైనా ఈసుతో అంతం అయే మాటలు ఉంటే వాటి ఉనికిని పాఠకులు పరస్పరం పంచుకోవచ్చు.ఈ పిన్నీసు ని 'సూది బొత్తం' అని కూడా అంటారు.

**- ఆ రోజుల్లో హవాయి చెప్పు తెగిపోతే కాపాడేది పిన్నీసే**

**- మూడు నాలుగు సంవత్సరాలకోసారి కుట్టించే నిక్కరు ఎనకాల కుట్లూడిపోతే కాపాడింది ఆ పిన్నీసే.**

ఆ రోజుల్లో ఎప్పుడుపడితే అప్పుడు బట్టలు కొనేవారు కాదు... సంవత్సరానికోసారి, అదైనా పండక్కే.కాల్లో ముల్లుగుచ్చుకుంటే పిన్నీసుతోనే ఆపరేషన్.చెవిలో గులిమి (గుబిలి) తీసుకోవాలంటే పిన్నీసే...ఏదైనా పీచున్న కూర తిన్న రోజున, ఇంకేదైనా నారవంటిది పంట్లో ఇరుక్కున్నా పిన్నీసే దిక్కూ...చిన్నప్పుడు పెన్ను పత్తి సరిగ్గా రాయకపోతే పాళీని తీసేసి, దానికున్న గాడిలోంచి గడ్డ కట్టిన ఇంకును పిన్నీసుతోటే శుభ్రం చేసేవాళ్ళం .బాల్ పెన్నులో వుండే బాల్ సరిగ్గా తిరగకపోయినా ఆ పిన్నీసుతోటే రిపేరు .జెండా వందనం రోజున పిల్లల జేబులకి జెండా బొమ్మని పిన్నీసుతోనే పెట్టుకున్న గుర్తు.అటువంటి పిన్నీసుకు కాలం చెల్లింది అనుకునే టైంలో....ఇవాళ ఒకబ్బాయి"అంకుల్, పిన్నీసుంటే ఓసారివ్వరా?సెల్లో సిమ్ము తీసుకోవాలి" అన్నప్పుడు నాకు చాలా గర్వంగా అనిపించింది. మన చిన్నప్పటి పిన్నీసుకు మళ్ళీ మంచిరోజులు వచ్చాయా అని? తప్పకుండా వచ్చినయ్...! పిన్నీసమ్మ తల్లీ నీక్కూడా ఓరోజుందని తెలిసింది.

# రూ. లక్షను తాకిన బంగారం ధర

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**



బంగారం ధర రూ. లక్షను తాగింది.రోజురోజుకూ పెరుగుతున్న బంగారం ధర.. ఇవాళ అమాంతం రూ. లక్ష దాటింది. బులియన్ మార్కెట్ లో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ.1,00,000గా నమోదయింది. దీంతో ఆల్ టైం రికార్డుగా బంగారం ధర నమోదైంది.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్లో ఏసీబీ దాడులు.



**కరపత్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 21 :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు.లంచం తీసుకుంటున్న పట్టుబడ్డ టీవీ రిపోర్టర్ గోపి,సీఐ సతీష్ కుమార్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మణుగూరు లో ఓ భూమి కేసులో ఎస్సై నాలుగు లక్షలు లంచం డిమాండ్ చేసి,ఓ విలేకరి ద్వారా లక్ష తీసుకున్న క్రమంలో ఏసీబీ అధికారులు పక్క ప్రణాళికతో ట్రాప్ చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు వారు తెలిపారు

# 30.250 కిలోల గంజాయి పట్టివేత

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

మహారాష్ట్ర నుంచి అక్రమంగా తరలిస్తున్న 30. 250 కిలోల గంజాయిని నిజాంబాద్ లో స్వధీనం చేసుకుని, ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి తెలిపారు. సోమవారం ఎక్సైజ్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.... విశ్వసనీయ సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో నగరంలోని గంజ్ ప్రాంతంలో దాడిచేసి మహమ్మద్ అయూబ్ ను పట్టుకున్నట్లు చెప్పారు. అతని వద్ద నుంచి 250 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

# క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడి మృతి

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మేడ్చల్:క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి చెందిన సంఘటన మేడ్చల్ జిల్లా కీసర పోలీస్‌స్టేషన్ పరిదిలో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పాత బోయిన్ పల్లికి చెందిన ప్రణీత్(32) తన స్నేహితులతో కలిసి "రాంపల్లి దాయరి" లోని త్యాగి స్పోర్ట్స్ వెన్యూ గ్రౌండ్ లో క్రికెట్ ఆడుతున్నాడు. ప్రణీత్ ఒక్కసారిగా అస్వస్థతకు గురకావడంతో కిందపడిపోయాడు. వెంటనే స్నేహితులు అతడిని ఆస్పత్రికి తరలించారు. గుండెపోటుతో ప్రణీత్ మృతి చెందాడని వైద్యులు పేర్కొన్నారు.


మృతుడు శ్రీ ప్రణీత్

**-ఎండలతో జాగ్రత్తగా ఉండండి**

ఈ సంవత్సరం ఎండలు విపరీతంగా ఉన్నాయని, ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా వైద్యాధికారి,హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.రఘునాథ స్వామి మీడియాతో అన్నారు.ఈ విపరీత ఎండల్లో శరీరంలోని నీరు ఇంకిపోయి, ఆవిరయ్యి శరీరం స్వాధీనం తప్పుతుందని, ఆ పరిస్థితిలో రక్త ప్రసారం పై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు.ఎండలో తిరిగి తాపంతో,వెంటనే అతి చల్లని డ్రింక్స్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పు జరిగి ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని అన్నారు.ఏ వయస్సు వారైనా తగు జాగ్రత్తలు తీసుకుని ఆరోగ్యాన్ని,ప్రాణాన్ని కాపాడుకోవాలని సూచించారు.

# రైతు కుంటుబనికి బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం

**- ఒక లక్ష రూపాయల చెక్కు అందించిన ఎమ్మెల్యే**

**కరపత్రం మెట్టుపల్లి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న రైతు రుణమాఫీ కాలేదన్న ఆవేదనతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పిట్టల లింగన్న కుటుంబసభ్యులను ఇటీవల రైతు ఆత్మహత్యల అధ్యయన కమిటీ సభ్యులు పరామర్శించగా, రైతు కుటుంబానికి అండగా ఉండేందుకు బిఆర్ఎస్ పార్టీ తరపున ఒక లక్ష రూపాయల చెక్కును రైతు కుటుంబానికి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, రైతు కుటుంబ సభ్యులకు అందించి భరోసా కల్పించారు.భవిష్యత్ లో మరింత అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కంఠం రమేష్, నేమరి సత్యనారాయణ,ఎలాల ధశరథ్ రెడ్డి, నోముల లక్ష్మారెడ్డి, ఎలేటి చిన్నారెడ్డి, జాజాల జగన్ రావు,జెడి సుమన్, అలిశెట్టి మోహన్, బద్దం గోపి తదితరులు ఉన్నారు.


చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

# ప్రైవేట్ ఇంటర్ కాలేజీల దుర్మార్గాలను అరికట్టాలని డిఐఈవోకు వినతి

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లాలో ప్రైవేట్ ఇంటర్ కాలేజిల దుర్మార్గాలను అరికట్టాలని కోరుతూ టీజీవీపీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్ మాట్లాడుతూ,నిజామాబాద్ జిల్లాలో పదవ తరగతి పరీక్షల ఫలితాలు రాకముందే కొన్ని ప్రైవేట్ ఇంటర్ కాలేజీలు ముందుగానే అడ్మిషన్లు ప్రారంభించి,వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నాయన్నారు.దీంతో విద్యార్థులు విశ్రాంతి కోల్పోయి,ఒత్తిడితో చదువుపై మనస్సు నిలుపలేని స్థితికి చేరుతున్నారు.అడ్మిషన్ పేరుతో తల్లిదండ్రులపై అధిక మొత్తంలో ఫీజులు వేసి,గవర్నమెంట్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసేమని తదుపరి కాలేజీ మారే అవకాశాన్ని కోల్పోయేలా చేసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారన్నారు.ఈ చర్యలు విద్యా రంగాన్ని వ్యాపారంగా మలుచే దురుద్దేశంతో కొనసాగుతున్నాయన్నారు.వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహించే కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోవాలని,అడ్వాన్స్ ఫీజులు వసూలు చేసే కళాశాలలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.డి ఐ ఈ ఓ సానుకూలంగా స్పందించి నోటీస్ లు అందించి తలిదండ్రులు మోసపోకుండా చూస్తామన్నారు.

